


# ఎండమావులు

విన్నకోట సుశీలాదేవి

శంకరం కాలేజీలో అడుగుపెట్టేసరికి మొదటిగంట కొడుతున్నారు. రోజూ అదే టైముకు ఠంచనుగా కాలేజీకి రావడం శంకరానికి అలవాటు.

శంకరంతోపాటు కాలేజీలోకి వచ్చిన అతని క్లాస్‌మేట్ రవి - "శంకరం! అలా కాంటీన్‌కి వెళ్లి టీ తాగొద్దాం, రా!" అన్నాడు.

"అదేమిట్రా? ఇప్పుడు కాంటీన్‌కా? బెల్ అయింది, క్లాసుకు వెళ్లొద్దూ!" అన్నాడు శంకరం.

"కాస్త ఆలస్యమైతే ఏం కొంప మునగదులే! రా, టీ తాగుదాం!"

"వద్దురా! నేను టీ తాగను."

"పోనీ కాఫీ తాగు!"

"ఊహుఁ, నాకవి అలవాటు లేవు."

"మరేం అలవాటుంది?"

"పొద్దున్నే అన్నం తింటాను!" అన్నాడు శంకరం.

రవి నవ్వుతూ, "శంకరం! నువ్వొట్టి పల్లెటూరి బైతువిరా!" అంటూ వెళ్లిపోయాడు.

'అవును! నేను పల్లెటూరివాడినే! అందుకు నేను గర్విస్తాను!' అనుకుంటూ శంకరం క్లాస్‌రూమ్ వైపు నడిచాడు. సెకండ్ బెల్ కొట్టినా, ఒక్కడూ క్లాసుల్లో లేడు. కుర్రాళ్లందరూ వరండాల్లోనూ, చెట్లకిందా గుంపులుగా నిలబడి కబుర్లు చెప్పుకుంటున్నారు. కాలేజీలో చేరి దాదాపు సంవత్సరం కావస్తున్నా శంకరానికి చెప్పుకోదగ్గ స్నేహితులు ఏర్పడలేదు.

ఇంతలో మూడవ బెల్ కొట్టారు. శంకరం గబగబా వెళ్లి క్లాసులో తనెప్పుడూ కూర్చునేచోట కూర్చున్నాడు. క్లాసులో ముగ్గురమ్మాయిలు తప్ప కుర్రాళ్లెవరూ లేరు. శంకరం టైమ్‌టేబుల్ చూసుకున్నాడు. ఫస్టవర్ గ్రూపు క్లాసు. ప్చ్! ఈ అవర్ జరగదు!' అనుకున్నాడు శంకరం. తను కాలేజీలో చేరినప్పటినుండీ ఈ మాస్టారు లీవులోనే ఉన్నాడు. 'మాస్టారు ఎందుకు లీవు పెట్టారో?' ఈ విషయమే ఒకసారి తన క్లాస్‌మేట్ రమేష్‌ని అడిగాడు.

"మాస్టారు ప్రతి సంవత్సరం ఆరు నెలలు లీవులో ఉంటారు. ఆ ఆరు నెలలూ వేరే ఊళ్లో ఉన్న రెసిడెన్షియల్ కాలేజీలో పాఠాలు చెప్తారు!" అన్నాడతను.

"అయితే ఇక ఇక్కడకు రారా?"

"వస్తారు, సంవత్సరం చివరలో!"

"మరి మనకు పాఠాలెలా?"

"నెలరోజుల్లో పోర్షన్ పూర్తి చేసేస్తారు!"

శంకరం తెల్లబోయాడు. "ఆయన ఎప్పుడో సంవత్సరం చివరలో వచ్చి పాఠాలు చెప్పేస్తే, ఇక మనం ఎప్పుడు చదువుతాం?" అనడిగాడు శంకరం.

"మనకోసం కాదుగా ఆయన పాఠాలు చెప్పేది! ఆయన ఉద్యోగం నిలబడటానికి. శంకరం! నువ్వీ సంవత్సరం పరీక్షల్లో పాసవ్వాలంటే ఒక్కటే ఉపాయముంది!" అన్నాడు రమేష్.

"ఏమిటది?"

"మంచి మాస్టార్ని చూపిస్తా. ప్రైవేటులో చేరు. ఫీజు కాస్త ఎక్కువే అనుకో, బాగా చెప్తారు! సిలబస్ డిసెంబర్‌కే పూర్తవుతుంది. పాస్ గారంటీ!" అన్నాడు.

శంకరం మాట్లాడలేదు. తనకు కాలేజీలో ఫీజు కట్టడమే కష్టం! ఇంకా ట్యూషన్ కూడానా?

శంకరం తండ్రి సామాన్య రైతు. ఉన్న కొద్దిపాటి పొలాన్ని సాగుచేసుకుంటూ గుట్టుగా బతికే సాధారణ వ్యక్తి. అక్షరజ్ఞానం ఉంటే మంచిదని కొడుకు శంకరాన్ని ఆ ఊళ్లో ఉన్న ఎలిమెంటరీ స్కూల్లో చేర్చాడు. మంచి మార్కులతో ఎలిమెంటరీ చదువు పూర్తి చేశాడు శంకరం. ఫీజుల్లేవు కదా అని పక్క ఊళ్లో ఉన్న హైస్కూల్లో చేర్పించాడు శంకరాన్ని. శంకరం టెన్త్ క్లాస్ ఫస్ట్ క్లాసులో పాసయ్యాడు.

శంకరం పట్నం వెళ్లి కాలేజీలో చేరి పై చదువులు చదవాలని ఉబలాటపడ్డాడు. కానీ తండ్రి ఒప్పుకోలేదు.

"చూడ్రా అబ్బా! నిన్ను చదివించాలని నాక్కూడా ఉంది. కానీ ఏం చేద్దాం. మన పరిస్థితి బాగాలేదు. ఎంత కష్టపడినా పంట అంతంతమాత్రంగా ఉంది. పెద్దపిల్లకి ఈ ఏడైనా పెళ్లి చేయాలి. కాలేజీ ఫీజులు ... నీ తిండి ఖర్చులు తట్టుకోలేనురా!"

తండ్రి అలా అనేసరికి శంకరానికి దుఃఖం వచ్చింది. తండ్రిని ఒప్పించాలని చిన్నప్పటి స్కూల్ మాస్టారు వెంకట్రామయ్యగారిని తీసుకొచ్చాడు. ఆయనకు శంకరమంటే ప్రాణం.

మాస్టారు శంకరం తండ్రిని కూర్చోబెట్టి, గంటసేపు నచ్చచెప్పాడు.

"చూడు, కిష్టప్పా! నీ కొడుకు తెలివిగలవాడు. బాగా చదివించు, పైకి వస్తాడు. మధ్యలో చదువు ఆపేస్తే ఎటూ కాకుండా పోతాడు. ఇంత చదివాక ఇప్పుడు నీతో పొలానికి రమ్మంటావా? వాడికి చదువుకోవాలని ఉంది. ఇప్పుడు కాదంటే దిగులుపడిపోతాడు. నా మాట విని నీ కొడుకుని కాలేజీలో చేర్పించు! బాగా చదివి పెద్ద ఉద్యోగస్తుడవుతాడు. నీ కొడుకు అభివృద్ధికి నువ్వే అడ్డుకొడితే ఎలా? నీ కొడుక్కు స్కాలర్‌షిప్ వస్తుంది! ఫీజు లేకుండా చదవచ్చు!"

తండ్రి అతికష్టంమీద ఒప్పుకున్నాడు.

కాలేజీలో శంకరాన్ని చేర్పిస్తూ, "శంకరం! మీ ఇంటి పరిస్థితి నీకు తెలుసు. బాగా చదివి నా మాట నిలబెట్టాలి! మీ నాన్నని సంతోషపెట్టాలి!" అన్నారు రామయ్య మాస్టారు.

"అలాగే, మాస్టారూ! కష్టపడి చదివి ఫస్ట్‌క్లాస్‌లో పాసవుతానండీ!" అంటూ మాటిచ్చాడు శంకరం.

## సమ్మె చేస్తుందట



'రోజాకో పరభాషా హీరోయిన్ వచ్చి తెలుగు సినిమా ముంగిట్లో వాలిపోతుంటే మన హీరోయిన్లకు వేషాలు ఎలా దొరుకుతాయి చెప్పండి?' అంటోంది రవళి.

పాపం....అవకాశాలు రాక ఇంటిపట్టునే కూర్చుంటున్న రవళి ఉత్తరాది హీరోయిన్లు ఇటువైపు రాకూడదని సమ్మె చేస్తుందట.

'మా పెర్‌ఫామెన్స్ బాగోక అవకాశాలు రాకపోతే మాలోనే లోపమని సరిపెట్టుకుంటాం. కాని, బాడీ కలరూ, స్ట్రక్చరూ చూసి లొట్టలేసుకుని మరీ ఉత్తరాదివారికి ఛాన్సులివ్వడం ఎంతవరకు సమంజసం?' అని సూటిగా ప్రశ్నిస్తోంది.

రవళి చేసే సమ్మెకి ఖాళీగా ఉన్న ఇంద్రజకూడా సపోర్ట్ ఇస్తుందేమో?!

-లలిత

కోటి ఆశలతో, శతకోటి ఆశయాలతో కాలేజీలో అడుగుపెట్టాడు శంకరం. పెద్ద పెద్ద ఆ కాలేజీ బిల్డింగులు, విశాలమైన ఆవరణ, అందమైన చెట్లు చూసి శంకరం మురిసిపోయాడు. ఇటువంటి విద్యాలయంలో చదువుకుంటున్నందుకు గర్వించాడు.

'తను బాగా చదువుకోవాలి. పెద్ద ఉద్యోగస్తుడవ్వాలి. తనే అక్క పెళ్లి చేస్తాడు. తమ్ముళ్లని, చెల్లెళ్లని చదివిస్తాడు' - ఉత్సాహంగా కాలేజీలో చేరిన శంకరానికి త్వరలోనే తెలిసింది - అది విద్యాలయం కాదనీ, అవిద్యకు నిలయమని, మెరిసే మేడిపండని!

మొదటి నెలరోజులు అడ్మిషన్ల హడావుడిలో క్లాసులు సరిగ్గా జరగలేదు. ఆ తర్వాత ఒక వారం సక్రమంగా పనిచేసింది. తర్వాత కాలేజీ జీతాలు పెంచినందుకు విద్యార్థులు సమ్మె చేశారు. జీతాలు పెంచనందుకు అధ్యాపకులు సమ్మె చేశారు. పండుగ సెలవులు .... చూస్తూండగానే ఆరు నెలలు గడిచిపోయాయి.

మరో మూడు నెలల్లో పరీక్షలుంటాయని నోటీసు వచ్చింది. అది చదవగానే శంకరానికి భయం వేసింది. 'ఇంతవరకూ సరిగ్గా ఒక్క లెక్చరరూ వచ్చి క్లాసు తీసుకోలేదు, ఒక్క పాఠం కాలేదు. ఎలా ఈ పుస్తకాలు చదివేది? ఎలా పరీక్షలు రాసేది?' అనుకుంటూ గాబరా పడసాగాడు శంకరం.

కానీ తను తప్ప క్లాసులో ఏ కుర్రాడూ భయపడుతున్నట్లు కనిపించలేదు. అందరూ నిశ్చింతగా ఉన్నారు. ఎందుకనో? అనుకున్నాడు. కొన్నాళ్లకు కారణం తెలిసింది - కుర్రాళ్లందరికీ ట్యూషన్లు ఉన్నాయి. ట్యూషన్లలో వాళ్లకెప్పుడో సిలబస్ అయిపోయింది. వాళ్లందరూ పరీక్షలకి సిద్ధపడిపోయారు.

కానీ ... తను ....? తనకు టర్మ్ ఫీజ్ కట్టడమే కష్టమైతే, ట్యూషన్లేమి పెట్టించుకోగలడు? ఈ మూడు నెలలైనా మాస్టార్లు సక్రమంగా వచ్చి పాఠాలు చెప్తే బాగుండు అనుకోసాగాడు.

ఇంతలో పెద్దగా గోల వినిపించడంతో ఈ లోకంలోకి వచ్చాడు శంకరం.

క్లాసంతా నిండుగా ఉంది. అదేమిటీ? వీళ్లెప్పుడు వచ్చారు? అనుకుంటూ పక్కవాడిని అడిగాడు. "ఫస్టవర్ అయిపోయింది. ఇది సెకండవర్! ఇప్పుడు ఇంగ్లీషు క్లాసు!" అన్నాడతను.

తన ఆలోచనల్లో పడి గమనించలేదు అనుకుంటూ గ్రూప్ పుస్తకాలు మూసేసి, ఇంగ్లీషు టెక్స్ట్ తీశాడు శంకరం.

మొదటి పాఠం సగం అయింది.

'ఈ రోజైనా మాస్టారొస్తారా?' అనుకున్నాడు.

మరో అయిదు నిమిషాలకు ఇంగ్లీషు మాస్టారొచ్చారు. శంకరానికి ప్రాణం లేచొచ్చినట్లయింది. 'హమ్మయ్య! ఈరోజు మాస్టారు పాఠం చెప్తాడు!' శంకరానికి ఉత్సాహం వచ్చింది.

మాస్టారు చేతిలో ఉన్న పుస్తకాలు టేబుల్‌పై పెట్టి, జేబులోనుండీ కర్చీఫ్ తీసుకుని ముఖం తుడుచుకున్నారు. సన్నని పరిమళం గదంతా వ్యాపించింది.

కుర్రాళ్లు "హోయ్! ... హోయ్!...." అంటూ అరిచారు.

మాస్టారు చిన్నగా నవ్వారు. అటెండెన్స్ తీసి నంబర్లు చదివారు. తర్వాత టెక్స్ట్ బుక్ తీసి పేజీలు తిప్పసాగారు.

శంకరానికి సంతోషం కలిగింది. జేబులోనుండి పెన్ను తీశాడు. తెలియని మాటలకు అర్థాలు రాసుకుందామని నోట్స్ రెడీగా ఉంచుకున్నాడు.

"మనం ఎక్కడున్నామోయ్?" అన్నాడు మాస్టారు పేజీలు వెనకనుండి తిప్పుతూ.

"కాలేజీలోనండీ!"

"ఛ! ఇది పాత జోకే గానీ, నేనే పాఠం చెప్తున్నా?"

"ఏం చెప్పడం లేదండీ!"

"మీరసలు క్లాసుకొస్తే కదా!"

ఇద్దరు కుర్రాళ్లు గొణిగారు. మిగతావాళ్లు పెద్దగా నవ్వారు. క్షణంలో క్లాసు పోటెత్తిన సంద్రమైంది.

"మీరిలా గొడవ చేస్తే పాఠం చెప్పను! నేను వెళ్లిపోతా, జాగ్రత్త!" బెదిరించాడు మాస్టారు.

"ఓ.....!" అంటూ అరిచారు కుర్రాళ్లు.

"మీరు నిశ్శబ్దంగా ఉంటేగానీ క్లాసు తీసుకోను!"

మాస్టారి ధోరణి పిల్లల్ని రెచ్చగొడుతున్నట్లుగా ఉంది. ఈ పరిస్థితి చూస్తుంటే శంకరానికి అప్పటివరకూ ఉన్న ఉత్సాహం పోయింది. ఇక ఈ మాస్టారు ఈ రోజు కూడా పాఠం చెప్పడేమో అనే భయం కలిగింది.

కాలేజీ మొదలై ఆరు నెలలైంది. మాస్టారు ఒక్క రోజు కూడా సమంగా క్లాసు తీసుకోలేదు. ఈ పాఠాలన్నీ ఎప్పుడు చెప్పేను, తనెప్పుడు చదివేనూ? శంకరానికి దుఃఖం, కోపం కలగసాగాయి.

"అరిస్తే ఎలా చెప్పేది? నేను ఉండనా, వెళ్లిపోనా?"

"పో!" పిల్లలు గోలగా అరిచారు.

మాస్టారు పుస్తకం మూసేశాడు. వెళ్లిపోడానికి సిద్ధపడుతున్నాడు.

శంకరానికి ఎక్కడ లేని ధైర్యం వచ్చింది. "మాస్టారూ! మీరు పాఠం మొదలుపెట్టండి! వీళ్ల గోల చేయడం మానేస్తారు!" అన్నాడు లేచి నుంచుని.

శంకరం మాటలతో మాస్టారుకు తిక్క వచ్చింది.

పుస్తకం టేబుల్‌పై గిరాటేశాడు. "ఎవడు? ... ఎవడ్రా నాకు నీతులు చెప్పేది? నేనెప్పుడు పాఠాలు చెప్పాలో, ఎప్పుడు మానాలో నాకు తెలుసు!

### ఆడాళ్ల రాజ్యం

మేఘాలయాలో ఖాసీ తెగ నివశించే ప్రాంతంలో బాపుగారి అప్పడాల కర్ర కారెక్టర్లదే రాజ్యం. ఆ తెగలో మహిళలదే పైచేయి. మగాళ్లు ఇల్లు వాకిలీ పిల్లా పీచు యవ్వారాలుతప్ప వేరేం చక్కబెట్టలేరు. ఎవడైనా, ఇదేంటని నోరెత్తితే ఫినిష్ ఈ తెగ ఆడంగులు ఈమధ్య బయటితెగ మగధీరుల్ని ప్రేమిస్తున్నారట. మాతృస్వామ్య వ్యవస్థ మహారంజుగా అమలవుతోన్న ఇక్కడ ఈమధ్యే మగాళ్లకి పౌరుషం గుర్తొచ్చి....ఇంకానా, ఇకపై సాగదు అంటూ ఆడాళ్లమీద దండెత్తి 'సింగ్ కాంగ్ రింపీ తిమ్మెయ్' (ఆడదాష్టీకాల వ్యతిరేక సమితి) అనే సంస్థ పెట్టారు ధైర్యంచేసి. దాంతో అక్కడి మహిళలు మండిపడి ఆస్తిహక్కు ఆడవారికే అన్న చట్టం ప్రభుత్వం తెస్తేనే మా ఓట్లు అని బెదిరిస్తున్నారు.

నువ్వెవడివోయ్ నాకు చెప్పేది? ఇన్నాళ్లూ నేను రాగానే నోర్మూసుకుని పాఠాలు వినేవారు! ఇవ్వాళ మీకేమైంది?" పెద్దగా అరవసాగాడు.

"తమరు క్లాసుకొచ్చింది ఎప్పుడు సార్?" శంకరం అన్నాడు.

"ట్యూషన్లో నోర్మూసుకుని కూర్చునేవారేమోరా? ఈయనకి క్లాసుకీ, ట్యూషన్‌కీ తేడా తెలియడంలేదు!" కుర్రాళ్లు గుసగుసలాడారు.

"పన్నెండో పాఠం వరకూ వచ్చాం కదా! నోట్స్ కూడా చెప్పాను. ఇవాళ మీరు నోర్మూసుకుని కూర్చుంటే మిగిలిన ఆ రెండు లెసెన్స్ అయిపోయుండేవి. ఛఛ!"

"మాస్టారూ! మీరింకా మొదటి పాఠంలోనే ఉన్నారండీ!" శంకరం గొణిగాడు.

"బహుశా ట్యూషన్లో అయిపోయి ఉంటుందిరా!" ఒకడన్నాడు.

మిగిలినవాళ్లు కిసుక్కున నవ్వారు.

"ఛ! ఇక మీరు బాగుపడరోయ్! బాగుపడరు! మీలాంటి వాళ్లకు పాఠాలు చెప్పాలనుకోవడం నాదే పొరపాటు! ఛ! డర్టీ క్లాస్!" అంటూ మాస్టారు పుస్తకాలు పుచ్చుకుని వెళ్లిపోయాడు. ఆయన వెనకాల కుర్రాళ్లందరూ అరుచుకుంటూ బయటికి వెళ్లిపోయారు.

శంకరానికి కళ్లనీళ్ల పర్యంతం అయింది.

'ఇక మాస్టారు పాఠాలు చెప్పడు. చెప్పకపోతే తనెలా చదవగలడు? చదవకపోతే పరీక్షల్లో తప్పడం ఖాయం! తప్పితే తనమీదే ఎన్నో ఆశలు పెట్టుకున్న తండ్రి ఏమవుతాడు? తన పరీక్ష ఫీజుకోసం తండ్రి ధాన్యం అమ్మాడు. ఇక తినడానికి ఇంట్లో గింజకూడా లేదు. రోజు గడవడం కష్టంగా ఉంటే, తల్లీదండ్రీ కూలిపనికి పోతున్నారు. తన తండ్రి పొలం ఉన్న రైతైనా, మరొకరి దగ్గర కూలీ పని చేయాల్సిన ఖర్మ పట్టింది? అంతా తనవల్లనే! తన మీద నమ్మకం పెట్టుకున్న మాస్టారికి ముఖం ఎలా చూపగలడు? ఫస్ట్ క్లాస్ తెచ్చుకుంటానని మాటిచ్చాడు. కానీ ఇప్పుడు పరీక్ష పాసయ్యే దారే కనపడటంలేదు! ఏం చేయాలి?' శంకరం కళ్లనుండి నీళ్లు జారి చెంపలమీద జారాయి.

"మంచి కాలేజీ అని చేరాం. కానీ ఒక్క మాస్టరు కూడా పాఠం చెప్పడం లేదు. వీళ్లకేం రోగం వచ్చిందో?" శంకరం పక్క కుర్రాడు పళ్లు కొరికాడు.

"ఎందుకని?" శకరం అన్నాడు.

"ఎందుకేమిట్రా? డబ్బు! ఇక్కడ జీతం తీసుకుంటారు. మళ్లీ ఇళ్లదగ్గర ట్యూషన్లు. క్లాసులో చెప్తే ట్యూషన్లకు రారని! ఇక్కడ పాఠాలు చెప్పరు!" ఒక కుర్రాడు జ్ఞానబోధ చేశాడు.

"నీకెలా తెలుసు?" శంకరం ఆశ్చర్యంగా అడిగాడు.

"నాకేమిటి? నీకు తప్ప అందరికీ తెలుసురా!"

"పాఠాలు చెప్పకపోతే ఎవరూ అడగరా?"

"అడగరు."

శంకరం లేచి బయటకొచ్చాడు.

"శంకరం! నేనూ ట్యూషన్లో చేరుదామనుకుంటున్నా. లేకపోతే, నేను తప్పటం ఖాయం!" శంకరం పక్కన కూర్చున్న కుర్రాడు అంటున్నాడు.

శంకరం మాట్లాడలేదు.

"వస్తారా! ట్యూషన్‌కు డబ్బు పంపమని ఊరికి ఉత్తరం రాస్తాను!" అంటూ ఆ కుర్రాడు వెళ్లిపోయాడు.

శంకరం దిగాలుగా చూశాడు. 'తనెవరికి రాస్తాడు? ఏ ముఖం పెట్టుకుని రాస్తాడు? అయినా తను ఎన్ని సబ్జెక్టులకు ట్యూషన్ పెట్టించుకోగలడు? అంత డబ్బు తన దగ్గరేదీ? తను చదువుకోగలడు కానీ, చదువు కొనుక్కోలేడు!' అక్కడే కూలబడిపోయి రెండు కాళ్లమధ్య తల పెట్టుకున్నాడు.

"శంకరం! క్లాసుకు రాకుండా ఇక్కడేం చేస్తున్నావోయ్!"

శంకరం తలెత్తాడు. ఎదురుగా తెలుగు మాస్టారు. చేతిలో పుస్తకాలు. క్లాసుకు వెడుతున్నట్లున్నారు. ఈ కాలేజీలో ఈయనొక్కరే రెగ్యులర్‌గా క్లాసులు తీసుకునేది. కానీ క్లాసులో కుర్రాళ్లే సరిగ్గా ఉండరు.

"శంకరం! రోజూ క్లాసుకొచ్చేవాడివి? ఇక్కడ కూర్చున్నావే? అదేమిటి? ముఖం అలా ఉంది? దేనికి బాధపడుతున్నావు?" భుజంమీద చెయ్యి వేసి అనునయంగా అడిగాడాయన.

శంకరం దుఃఖం ఆపుకోలేకపోయాడు. "మాస్టారూ! నేను చదువుకుంటా మాస్టారూ! కానీ ఎవ్వరూ చదువు చెప్పడం లేదు. ఏం చెయ్యను?" చిన్నపిల్లడిలా ఏడ్చాడు.

మాస్టారికి పరిస్థితి అర్థమైంది. "శకరం! రా, నడుస్తూ మాట్లాడుకుందాం!" అంటూ శంకరాన్ని లేపాడు.

"శంకరం! నీకు చదువంటే శ్రద్ధ, ఆసక్తి ఉన్నాయి. బాగా చదువుకోవాలన్న తపన నీలో ఉంది. కానీ ఇది చదువుకునే కాలం కాదయ్యా! చదువు కొనుక్కునే కాలం. నేడు విద్య కూడా వ్యాపారమైంది. నా గురువులు తిండికి లేకపోయినా చదువే ఆహారంగా బతికారు. వారికి చదువు చెప్పడం తప్ప ఎటువంటి కోరికలూ లేవు. వారికి విద్యార్థి భవిష్యత్తే ముఖ్యం! నేడు విద్యాలయాలు వ్యాపారరంగాలుగా మారాయి. రెసిడెన్షియల్ కాలేజీలు పెరిగాయి. ట్యూషన్లు తప్పనిసరి. నేటి గురువులకు ధనసంపాదనా

## అరిస్తే తెరుస్తా తెరుస్తే పరుస్తా

ఇదేదో సినిమా డైలాగ్ కాదు. బొంబాయి, ఢిల్లీ నగరాలలో ఇవాళ హైటెక్ జనాలు అంటున్న మాటలు ఇవి. 'కాల్డ్ వాయస్ యాక్టివేటెడ్ డొమిస్టిక్ అప్లయన్సెస్ సిస్టమ్'(ఒక్క పిలుపుతో పనిచేసే గృహోపకరణాల పద్ధతి) జోరుగా జనం వాడుతున్నారు. ఈ సిస్టమ్ పెట్టుకున్న యజమాని వాయిస్‌ని రికార్డ్ మెమరీలో ఉంచుతారు. ఆనక ఆయన ఇంటికొచ్చి గుమ్మంముందు నిలబడి 'తెరుచుకో' అనగానే తలుపులు తెరుచుకుంటాయి. తలుపులేం ఖర్మ....రేడియోలు, టీవీలు, ఫాన్లు....ఇలా వేటినైనా నోటిమాటతో శాసించవచ్చు. ఒక్క సిస్టమ్‌కు ఆరువేల రూపాయలు ఖర్చు అవుతుందట. వెనకటి రోజుల్లో మాంత్రికులు అరవగానే గుహ తలుపులు తెరుచుకున్నట్టు ఈనాటి సాంకేతిక మాంత్రికులు సృష్టిస్తున్న అద్భుతం ఇది.

## కళ్లల్లో కంప్యూటర్....
## కళ్లద్దాలలో టీవీ కెమెరాలు

.....వినడానికే విచిత్రంగా ఉందికదూ! ఈ ఏర్పాట్లన్నీ అంధులకు చూపు ప్రసాదించడానికేనటండీ. కృత్రిమ దృష్టిని కల్పించేముందు కళ్లల్లోని కంప్యూటర్‌కు సాధారణ దృష్టికి కనిపించని లేజర్ కిరణాలను ప్రసరింపజేసే సూక్ష్మమైన టీవీ కెమెరాలను కళ్లద్దాలలో అమరుస్తారు. బాగానే ఉంది. కళ్లల్లో కంప్యూటర్ ఎలా ఇముడుతుంది అనేకదూ మీ సందేహం? ఏంలేదు, సార్...కంటి రెటీనాలోని పల్చటిపొరపై అటూ ఇటూ తిరుగాడుతుండే సూక్ష్మ కంప్యూటర్‌నుకూడా ముందే అమరుస్తారు. కెమెరాలు పంపిన లేజర్ సందేశాలను ఈ కంప్యూటర్ ఎలక్ట్రానిక్ సందేశాలుగా మార్చి మెదడుకు చేరవేస్తుంది. ఈ విధానంగనుక విస్తృతంగా వాడుకలోకి వస్తే అంధులుసైతం ప్రపంచంలోని అందాలను ఆనందంగా ఆస్వాదించగల రవ్పించడంలేదూ?!

-ఎస్. శ్రీధర్

మార్గాలు అనేకం. కాలేజీల్లో చదువు చెప్పకపోయినా ఫరవాలేదు. వాళ్లకి జీతాలు అందుతాయి. ట్యూషన్లు, రెసిడెన్షియల్ కాలేజీలు ... ఇన్నిచోట్ల పాఠాలు చెప్పి అలసిపోయిన వాళ్లు ఇక కాలేజీల్లో ఏం చెప్పగలరు? ఈనాటి విద్యావ్యవస్థలో నీలాటివాడు చదువుకోలేడయ్యా!"

"ఇప్పుడు నేనేం చెయ్యను, మాస్టారూ?"

"అది నువ్వే ఆలోచించుకోవాలి. నీకే సహాయం కావాలన్నా నేను చేస్తాను. రా, టైమవుతోంది. క్లాసుకు వెళ్దాం!"

శంకరానికి ఆ రాత్రంతా నిద్ర పట్టలేదు. తెలుగు మాస్టారు చెప్పిన మాటలే గుర్తుకు రాసాగాయి. 'తనలాంటివాడు ఇక్కడ ఉండలేడు' అనుకుంటూ క్షణాల్లో ఓ నిర్ణయానికి వచ్చాడు. దాంతో మనసు ప్రశాంతమైంది శంకరానికి.

● ● ●

"రెండో పంట వేద్దామనుకున్నాంరా, కానీ డబ్బు లేదు! షావుకారు అప్పిస్తానన్నాడు కానీ, ఎలా తీర్చాలో తెలియక తీసుకోలేదు. నీ కాలేజీ జీతం కోసం తెచ్చిన డబ్బే ఇంకా తీర్చలేదు. ఎన్నేళ్లు చదువుతావో నువ్వు! నీ అక్క పెళ్లి ఈ ఏడైనా చెయ్యమని మీ అమ్మ ఒకటే తొందర పెడుతోంది. అబ్బబ్బ ...! ఇవన్నీ చూస్తుంటే పిచ్చెత్తుతోందిరా!" కొడుకు శంకరంతో చెప్పసాగాడు కిష్టప్ప....

ఆ రోజే చీకటిపడుతుండగా శంకరం పెట్టే బేడాతో ఇంటికొచ్చాడు. అనుకోకుండా వచ్చిన కొడుకుని చూసి తల్లిదండ్రులు సంబరపడ్డారు. అన్నాలు తిని ఆనక బయట మంచంమీద కూర్చుని కొడుకుతో తన మనసులోని బాధని చెప్పుకోసాగాడు.

"ఏరా? చదువు బాగా సాగుతోందా?"

"ఊఁ."

"డబ్బేమన్నా కావాలా?" భయపడుతూ అడిగాడు.

"అబ్బే, వద్దు!"

"ఇప్పుడెందుకొచ్చావురా? ఏదన్నా సెలవులా?"

"అవున్నానా! పరీక్షలకు చదువుకోమని సెలవులిచ్చారు!" అన్నాడు శంకరం.

"ఎపుడురా పరీక్షలు?"

"ఇప్పుడిప్పుడే కాదులే! నాన్నా! షావుకారుదగ్గర అప్పు తీసుకో. రెండోపంట వేద్దాం. నేనూ పొలం పన్లో నీకు సహాయం చేస్తా! పంట చేతికి రాగానే అప్పు తీరుద్దాం!" అన్నాడు శంకరం.

కిష్టప్ప ఆశ్చర్యపోయాడు. "నువ్వు పనిచేస్తావా? మరి చదువో?"

"పగలు పనిచేసి, రాత్రి చదువుకుంటా! పరీక్షలకు చాలా టైముంది, నాన్నా! ఏం భయం లేదు! నేను ఫస్టుగా పాసవుతా! ఇక పడుకో, రేపు మనిద్దరం కలిసి షావుకారు దగ్గరకెళ్లి డబ్బు తెచ్చుకుందాం!" అంటూ మంచంమీద వాలాడు శంకరం.

శంకరం తండ్రికి కొడుకు మాటలు ఆశ్చర్యం, ఆనందం కలిగించాయి. గుండెలమీద నుండి ఎంతో భారం దింపినట్లుగా ఉందతనికి.

"శంకరం! నువ్వొచ్చావ్! నాకెంతో ధైర్యం వచ్చిందిరా! నువ్వు పక్కనుంటే చాలు, నాకే దిగులూ ఉండదురా! నాయనా, చాలా అలసిపోయావు, పడుకో తండ్రీ!" కొడుకు ఒళ్లంతా ఆప్యాయంగా నిమరసాగాడు.

తండ్రి ప్రేమకు కరిగిపోయాడు.

ఇప్పుడతనికి ఎంతో హాయిగా ఉంది.

'ఈ మట్టిలో పుట్టి ఈ మట్టిలో పెరిగాడు. ఈ మట్టి ఋణం తీర్చుకోకుండా, చదువూ, ఉద్యోగాలంటూ తను ఎండమావుల వెంట పరుగెత్తడం మహా ద్రోహం. అందుకే ఇలా జరిగింది. ఇదీ తన మంచికే! తను బతికి, తనవాళ్లను బతికించే అవకాశం కల్పించాడు ఆ దేవుడు!' అనుకుంటూ నిద్రలోకి జారాడు శంకరం. ■

## చచ్చినా బతికే ఏర్పాటు

అమెరికావాళ్లు అసాధ్యులు. బతికున్నవాళ్లని చంపడమే ఇప్పటిదాకా ఓ సైంటిఫిక్ పనిగా పెట్టుకున్నా, అక్కడి శాస్త్రవేత్తలు తాజాగా చచ్చినవాళ్లని బతికిస్తాం అంటున్నారు. కాలం తీరకముందే మరణించినవారి శవాలను ద్రవరూపంలో ఉన్న నత్రజనిలో అత్యల్ప ఉష్ణోగ్రతవద్ద ఉంచగలిగితే ఆ శవాలు ఎన్నివందల ఏళ్లయినా ఫ్రెష్‌గా ఉంటాయిట. ఇలా నిల్వచేసిన తాజాశవాలను సంజీవిని మందులాటిది ఏదో కనుక్కున్నప్పుడు బ్రతికించి ప్రపంచంలో శవాలే లేని స్వర్గంగా మార్చేయ్యాలని కోట్ల డాలర్ల వ్యయంతో అక్కడి శాస్త్రవేత్తలు బ్రహ్మదేవుడికే సవాల్ విసురుతున్నారు.

## రేడియో అంటే ఇదేరా....

అని పాడుకుంటూ హాయిగా నిద్రపోతున్నారు పారిస్‌జనాలు. అక్కడి స్థానిక రేడియో స్టేషన్‌నుంచి 16 పై ప్రసారం అల్ట్రాసౌండ్ ఫ్రీక్వెన్సీ సంగీతం దెబ్బకి దోమలు మటుమాయం అవుతున్నాయి. ఈ సంగీతం మనుషులకు వినబడనంత మంద్రస్థాయిలో ఉంటుందట. దోమతెరలు, క్రీములు, మస్కిటో కాయిల్స్ బెడదలేకుండా పారిస్ రేడియో ప్రజల్ని ఇలా కాపాడుతోంది.